## ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కి శుభాకాంక్షలు.

### మల్యాల వినయ్ కుమార్ గుప్తా బిజెపి నల్లబెల్లి మండల పార్టీ ఇంచార్జ్.



నర్సంపేట వుదయం ప్రతినిధి మే 6.నర్సంపేట పట్టణంలోని ఏర్పాటుచేసిన భారతీయ జనతా పార్టీ మహబూబాద్ పార్లమెంటరీ ఎన్నికలలో అజ్మీర సీతారాం నాయక్ గెలుపు కోసం నర్సంపేటలో ఏర్పాటు చేసిన జన సభకు వచ్చిన ఉత్తరాఖండ్ సీఎం పుష్కర సింగ్ దామి కి తిరుగు ప్రయాణంలో హెలికాప్టర్ వద్దకు వెళ్లి వారికి భారతీయ జనతా పార్టీ నల్లబెల్లి మండల ఇన్చార్జి మల్యాల వినయ్ కుమార్ గుప్త సెండ్ ఆఫ్ తెలిపారు.

## కడియం కావ్య గెలుపు ఖాయం

### కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

రాయపర్తి మే 6 (వుదయం ప్రతినిధి ):మండల కేంద్రంలో తో పాటు కాట్రపల్లి బంధన పెల్లి గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగ%శీ%గా ఇండియా కూటమి బలపరిచిన వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకే ఒటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అమలు చేసిన గ్యార%శీ%టీలు వివరిస్తూ, రాహుల్ గాంధీ ప్రకటించిన ఐదు అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ,ఇంటి%శీ%టి ప్రచారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు ఎండి మైహమూద్,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్ ఖన్,మండల నాయకులుకోతి వీరన్న,గారె బిక్షపతి,పాల్వంచ కోటేశ్వర్, మల్యాల నరసింహమూర్తి ,మాజీసర్పంచ్ ఎండీ ఉస్మాన్,మాజీ సర్పంచ్ ఐత ఉప్పలయ్య, కుంట రాజు,,చెగోడా ప్రభాకర్, రఫి,ఆకారపు శంకర్, గౌస్ ఖాన్, చందు మల్లయ్య,యూత్ నాయకులు అయిత కమలాకర్,పిరని, ప్రవీణ్, ఫెరోజ్,షకీల్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్, స్థానిక నాయకులు బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి గెలవాలంటూ ప్రత్యేక పూజలు



జన్నారం,మే 6(వుదయం ప్రతినిధి) ఆదిలాబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి గెలవాలంటూ బాదంపల్లి గ్రామంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం రోజున ఉదయం జన్నారం మండలంలోని బాదంపల్లి గ్రామంలోని హనుమాన్ మందిరంలో బిజెపి ఎంపీ అభ్యర్థి గేడం నగేష్ గెలవాలని కోరుతూ బిజెపి నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షులు మోట పలుకుల సత్తయ్య,కొట్ట చంద్రయ్య,సామల లక్ష్మీరాజం, మల్యాల మహేష్,సామర్ల రాకేష్,దాది రాజన్న, మల్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణం ఆపాలంటూ బీసీ దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్.

### నీటిపారుదల శాఖ కు అప్పగించిన భవనాన్ని అక్రమ నిర్మాణం చేపడుతున్న భూమిపై ప్రభుత్వ అధికారుల విచారణ చేపట్టాలి.

### దళిత ప్రజాసంఘాల జేఏసీ.

### బీసీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్.

నర్సంపేట వుదయం ప్రతినిధి మే 6. నర్సంపేట 6/5/2024 సోమవారం రోజున నీటిపారుదల శాఖ కు అప్పగించిన భవనం ముందు నిరసన ధర్నా దళిత ప్రజా సంఘాలు బీసీ సంఘాలు ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ యూత్ అధ్యక్షులు శ్రీ రామోజీ మురళి 13వవార్డు ప్రజలు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక గాంధీనగర్ 13వ వార్డులోని గత ఐదు సంవత్సరాల క్రితం గొప్ప మనసుతో దొడ్డ మోహన్ రావు తన తల్లి దొడ్డ పారిజాతం పేరు మీద ఉన్న హౌస్ నెంబర్1-712/1, గల ఇంటిని భవనం అప్పటి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్కి ఇంటి తాళం



అప్పగించినారు. ఈ భవనం ను నీటిపారుదల శాఖ కార్యాలయం కొరకు ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ఈ భవనం కొంత శిధిల వ్యవస్థలో ఉండడం వల్ల, నీటి పారుదల శాఖ వారు కొత్త భవనం మంజూరు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగింది. కాలయాపనలో భాగంగా ఈ భవనం ఖాళీగా ఉండటం వల్ల కొంతమంది ప్రవేట్ వ్యక్తులు విలువైన స్థలం భవనం మీద కన్నేసి నర్సంపేట పట్టణ ప్రజలను నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మోహన్ రావు కి చెడ్డ పేరు తీసుకురావాలనే ఉద్దేశంతో అతనే అమ్మేడని

అతను కలెక్టర్ కు తాళమే ఇవ్వలేదని, ప్రభుత్వానికి అందచేయలేదని, ఒకవేళ చేసినా తీసుకుంటే తప్పేముందని, మోహన్ రావుకి చెడ్డ పేరు తీసుకువస్తూ ఆ భవనానికి సంబంధించిన ఫర్నిచర్ ను దొంగలిస్తున్నారు. వెంటనే ఆ భవనానికి సంబంధించిన కిటికీలు ధన్యవాదాలు తీసుకుపోయిన వ్యక్తులపై చర్యలు తీసుకొని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని దాతృత్వంతో దానం చేసిన వ్యక్తులకు పేరు వచ్చే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. 13వ వార్డు ప్రజలతో ప్రజా పోరాటాలు, ధర్నాలు నిరసనలు చేయడంలో వెనకడుగు వేయమని ప్రజాసంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి ఇద్దరు బాలల మృతి

బహుదూర్‌పూర్, మే 6(ఎ.ఎం.ఎస్): చేపలు పట్టేందుకు చెరువుకి వెళ్ళిన ఇద్దరు యువకులు నీటిలో మునిగి మృతి చెందిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు. బార్కాస్ కు చెందిన అబ్దుల్ వాహెద్(14), ఉస్మాన్ నహదీ(16)లు తమ ముగ్గురు స్నేహితులతో కలిసి జల్ పల్లి చెరువులో చేపలు పట్టేందుకు వచ్చారు. ప్రమాదావశాత్తు నీట మునిగిన ఇద్దరు మృతదేహాలను పోలీసులు సోమవారం వెలికితీశారు.

## బీ ఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకుందాం

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



వెల్దండ మే 6 (వుద యం ప్రతినిధి) విద్యావేత్త మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌బీ ను భారీ మెజారిటీ తో గెలిపించుకుందామని బీ ఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు సోమవారం మండల పరిధిలోని రాచూరు గ్రామంలో ముమ్మరంగా ప్రచార నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ పొలాల వద్ద పనిచేస్తున్న ఉపాధి కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని కోరారు మాజీ సీఎం కెసిఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పథకాలను కూలీలకు వివరించారు ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకోవాలని కెసిఆర్ కు మద్దతుగా నిలవాలని సూచించారు ప్రచార భాగంలో టిఆర్ఎస్ నేతలు పుట్ట రాంరెడ్డి, ఐ జాక్ శేఖర్ ముదిరాజ్ సతీష్, గణేష్, తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పకడ్బందీగా ఈవిఎం ల కమిషనింగ్ పూర్తి చేయాలి

### :: జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి.

### ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా ప్రక్రియ నిర్వహించాలి.



ములుగు, మే 6, టవు దయం ప్రతినిధిఊ పకడ్బందీగా ఈ వి ఎం ల కమిషనింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఈవియం గోదాం లో జరుగుతున్న మహబూబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో గల ములుగు

అసెంబ్లీ సెగ్మెంట్ లోని ఈవియం, వివిపాట్, సియుల కమీషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ చిత్రా మిశ్రా, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి.శ్రీజ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 13వ తేదీన లోకసభ ఎన్నికల పోలింగ్ జరగనున్న దృష్ట్యా ఈవియం గోదాం లో నిర్వహిస్తున్న ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ కు చెందిన బ్యాలెట్ యూనిట్స్ 768, కంట్రోల్ యూనిట్స్ 384, వివిప్యాట్స్ 430 ,.లను 25 టేబుల్స్ ద్వారా ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు కమీషనింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కమీషనింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు విజయ భాస్కర్, రవీందర్ , ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం

### కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహిస్తున్న కోఆప్షన్ సభ్యులు గోవిందరావు పటేల్

నిర్మల్ జిల్లా తానూర్ మండలం మే 06( వుదయం విలేఖరి) మండలంలోని కళ్యాణి, కుప్టి, వడగవ్, ముసల్గా ,మొగ్లీ గ్రామాలలో అదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఉంటేనే మనకు అనేక లాభాలు జరుగుతాయి బడుగు బలహీన వర్గాలకు కూడా లాభం చేకూరుతుంది కావున ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం



సుగుణను చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోఆప్షన్ సభ్యులు గోవిందరావు పటేల్, మాజీ కో ఆప్షన్ నెంబర్ చంద్రకాంత్ యాదవ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం కాంగ్రెస్ ను గెలిపించండి...

### : పట్నం సునీత మహేందర్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మే 6,(వుదయం ప్రతినిధి ),మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 8 జిహెచ్ఎంసి డివిజన్ లలో నిర్వహించిన రోడ్ షో, కార్నర్ మీటింగ్

లలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి కోసం కాంగ్రెస్ కు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీలు కందాడి జ్యోత్స్న శివారెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు,

డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు, ఐ ఎన్ టీ యూ సి నాయకులు, ఎస్ సి సెల్, ఎస్ టీ సెల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జైశెట్టి రమణయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన కేసిఆర్

జగిత్యాల మే 06 (వుదయం ప్రతినిధి) తెలంగాణ తొలి ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువు చరిత్రకారులు జగిత్యాల పట్టణానికి చెందిన జైశెట్టి రమణయ్య నీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని

అడిగి తెలుసుకున్న కేసీఆర్ ఈ సందర్భంగా పలు పుస్తకాలను అందజేశారు కెసిఆర్ సిద్ధిపేటలో ఇంటర్ చదువుకునే రోజుల్లో హిస్టరీ సబ్జెక్టు గురువుగా జైశెట్టి రమణయ్య బోధించారని కేసీఆర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ ఎల్ రమణ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఎంపీ సంతోష్ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జగిత్యాల



మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు జైశెట్టి రమణయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం



మంచిర్యాల మే 06వు దయం : మంచిర్యాల పట్టణం లోని మేడి లైఫ్ హాస్పిటల్ కుమార్ డాక్టర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్నూరు కాపు అధ్యక్షులు గొంగ్గళ శంకర్ ఆధ్వర్యంలో సోమవారం హాస్పిటల్ లో కేక్ కట్టు చేసి మంచిర్యాల రైల్వే స్టేషన్ సమీపంలో పేదలకు అన్నము పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో గోంగ ళ్ల శంకర్ తోటి డాక్టర్ లు చేతన్ వంశీ శ్రీనివాస్ పాలొగొన్నారు

## జిన్నారం మండలం అండూర్ గ్రామంలో బి ఆర్ స్ పార్టీ ఎన్నికల ప్రచారం



జిన్నారం మండలం అండూర్ గ్రామాలలో బి ఆర్ స్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి మద్దతుగా ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించిన జిల్లా పరిషత్ వైస్ చేర్మెన్ ప్రభాకర్ ఈ సందర్భంగా ఉపాధి హామీ లో పనిచేస్తున్న వారితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆచరణ లేని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చింది కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే తప్పకుండా అండూర్ గ్రామం ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలి అని అయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాయికోటి రాజేష్, సురేందర్, ఖదీర్, సత్యనారాయణ స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి: లక్షెట్టిపేట సిఐ అల్లం నరేందర్




జన్నారం,మే 6(వుదయం ప్రతినిధి) ఓటర్లందరూ తమ ఓటు హక్కును స్వేచ్చగా వినియోగించుకోవాలని లక్షెట్టిపేట సిఐ అల్లం నరేందర్ అన్నారు. సోమవారం రోజున సాయంత్రం మండల కేంద్రంలోని స్థానిక సంగీత మొబైల్ నుండి ధర్మారం చౌరస్తా వరకు పోలీసులు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును స్వేచ్చగా,నిర్భయంగా వినియోగించుకొని ఓటు హక్కు ద్వారా మంచి నాయకున్ని ఎంచుకునే విధానం రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో లక్షటి పేట సిఐ అల్లం నరేందర్, లక్షెట్టిపేట,దండేపల్లి,జన్నారం ఎస్సైలు భూమేష్,రాజవర్ధన్,అదనపు ఎస్సై మృత్యుంజయ్ సర్కార్,పోలీసులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

### జిల్లా కలెక్టర్ కు పి ఆర్ టి యు టి ఎస్ వినతి.



జగిత్యాల మే 6 ( వుదయం ప్రతినిధి):ఎన్నికల విధుల్లో పాల్గొంటూ ఈనెల 4వ తేదీన వడదెబ్బతో మరణించిన వెలగటూరు, ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి మండలాల మండల విద్యాధికారి బత్తుల భూమయ్య కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల

జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, బోయినపల్లి ఆనందరావు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష కి సోమవారం వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత నెల 18వ తేదీ నుండి పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధుల్లో స్టాటిస్టికల్ సర్వేల్లియన్స్ టీం సభ్యులుగా విధులు నిర్వహిస్తూ ఎండవేడికి తట్టుకోలేక వడదెబ్బ గురై ఈనెల 4వ తేదీన మరణించిన మండల విద్యాధికారి భూమయ్య కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలని వారు కలెక్టర్ను కోరారు.

# జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం...



కోరుట్ల మే 06 (వుదయం ప్రతినిధి) ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి
అన్నారు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆదేశాల మేరకు 16వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులను అందిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఎన్నికల తర్వాత పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలకు ప్రజలు ఎంతగానో సంతోషిస్తున్నారన్నారు ఎన్నికల కోడ్ వల్ల మరికొన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ఆలస్యం జరుగుతుందని ఈ ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీలన్నీ అమల్లోకి వస్తాయని తెలిపారు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఖాళీ స్థలం ఉ న్నవారికి గృహలక్ష్మి తప్పకుండా అందిస్తామని తెలిపారు ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు 500 రూపాయల కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి జువ్వాడి నర్సింగరావు పేరును నిలబెట్టాలని కోరారు వార్డు నుండి అత్యధిక మెజారిటీ వస్తే వార్డు అభివృద్ధి కోసం లక్షలాది రూపాయల నిధులను జువ్వడి నర్సింగరావు మంజూరు చేస్తారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు ఈ ప్రచారంలో ఉయ్యాల శోభన్ బలిజ శివప్రసాద్ చిట్యాల సందీప్ బూరం తారక్ రెడ్డి వెన్నెల సృజన లయ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ వ్యాపారవేత్త గుంటుక రాజు కాంగ్రెస్ పార్టీలో చేరిక...
## పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గుంటుక రాజు సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా
కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు ఎంఎ నయీం మ్యాకల నర్సయ్య చిటిపేల్లి రంజిత్ గుప్త దువక కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మిలియన్ వినియోగదారులతో 'ఎస్రీ ఇండియా' -
## ఎస్రీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అగేంద్ర కుమార్




హైదరాబాద్, మే 6, 2024: భారత్‌లో జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) సాఫ్ట్‌వేర్, సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న ఎస్రీ ఇండియా ఒక మిలియన్ వినియోగదారులను చేరుకున్నట్లు ఎస్రీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అగేంద్ర కుమార్ తెలిపారు. దేశవ్యాప్తంగా విభిన్న పరిశ్రమలలో విస్తరించి ఉన్న విస్తృత కస్టమర్ బేస్ విశ్వాసం, విధేయతకు నిదర్శనమన్నారు. జియోస్పేషియల్ డేటా గైడ్‌లైన్స్ 2021 నుంచి.. ఎస్రీ ఇండియా భారతీయ సంస్థగా ఇప్పుడు ఆర్క్‌జీఐఎస్ లివింగ్ అట్లాస్ ఇండియన్ ఎడిషన్ ద్వారా 900 పైగా జియోస్పేషియల్ డేటాను అందిస్తుందని పేర్కొన్నారు. ఈ డేటా లేయర్‌లు ఇండో ఆర్క్‌జీఐఎస్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంటాయన్నారు.

ఇండో ఆర్క్‌జీఐఎస్ వివిధ సవాళ్లను పరిష్కరించడానికి 200 పైగా పరిష్కార ఉత్పత్తులను కూడా అందిస్తుందన్నారు. ఈ మైలురాయిని సాధించడంలో సహాయపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు తమ రంగాలలో శ్రేష్ఠత సాధించేందుకు జియోస్పేషియల్ టెక్నాలజీల సామర్థ్యాన్ని విస్తృతంగా యూజ్ చేస్తున్నాయనడానికి ఈ వినియోగదారుల బేస్ ఒక నిదర్శనమన్నారు. 2021, 2022లో భారత ప్రభుత్వం ప్రకటించిన అనుకూల విధానాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. జియోస్పేషియల్ కమ్యూనిటీతో నిరంతరం పని చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీఐఎస్ వర్క్‌ఫ్లోల ద్వారా తమ పనిలో సమయం, వ్యయ ఆప్టిమైజేషన్ సాధించడంలో సహాయపడనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోదుపు భారతదేశ ఆర్థిక వృద్ధిని సానుకూలంగా ప్రభావితం చేస్తుందన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి ఇది ఎంతగానో దోహదం చేయనుందన్నారు. ఎస్రీ ఇండియా కేంద్ర ప్రభుత్వ అటవీ, నీటి వనరుల శాఖలతో సహా వివిధ రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, రెండు వందలకు పైగా మున్సిపల్ కార్పొరేషన్లు, స్మార్ట్ సిటీలు, ఇతర పట్టణ స్థానిక సంస్థలను లెక్కిస్తుందన్నారు. జాతీయ మ్యాపింగ్ ఏజెన్సీలు, ప్రముఖ
తయారీ, టెలికమ్యూనికేషన్ కంపెనీలు, యుటిలిటీలు, ఎనిమిది వందలకు పైగా డిగ్రీ గ్రాంటింగ్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు మొత్తం 6,500 పైగా సంస్థలను కలిగి ఉన్నామన్నారు. భవిష్యత్తులో కంపెనీ తన కస్టమర్ బేస్‌కు అనేక విశ్వసనీయ పేర్లను జోడించడానికి సిద్ధంగా
ఉందన్నారు. వినియోగదారులకు జీఐఎస్ పరిష్కారాలు అందించడానికి ప్రైవేట్, ప్రభుత్వ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్‌లతో భాగస్వామ్యం కలిగి ఉన్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎస్రీ తన వార్షిక ఆదాయంలో 30 శాతం రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌లో మళ్లీ పెట్టుబడి పెడుతుందని తెలిపారు

## కె హెచ్ అర్ కు జన్మదిన శుభాకాంక్షలు
## తెలిపిన గజ్జెల్లి మల్లికార్జున్.



కుత్బుల్లాపూర్, మే 6,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రగతినగర్ 24వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జెల్లి మల్లికార్జున్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోలన్ హన్మంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి గజమాలతో, శాలువాతో, గద, ఖడ్గంతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు గజ్జెల్లి యాదమ్మ, 24వ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ గజ్జెల్లి ధనలక్ష్మి, మేడూరి విజయలక్ష్మి, మేడ శీను, రహీం భాయ్, డి శేఖర్, డి సంతోష్, కార్తిక్, శివ, తిరుపతి, అంకయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొనారు.

# హస్తం తో నిరుపేదలకు అభయం

-ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రతి గడపకు సంక్షేమం
-ఉపాధి హామీ పథకం ఘనత కాంగ్రెస్ పార్టీదే
-ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి
-కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు
-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్











ధర్మపురి మే 6 (వుదయం విలేకరి): హస్తం పార్టీతోనే నిరుపేదలకు అభయమని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమం అందుతుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డ వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,
చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దమ్మన్న పేట,నేరెళ్ల గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కి మద్దతుగా ప్రభుత్వ వీఫ్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ లు దమ్మన్న పేట లో ప్రచారం అనంతరం,నేరేళ్ళ గ్రామంలోని సుప్రసిద్ధ సాంబ శివ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఉపాధి హామీ కూలీల వద్ద కు వెళ్ళి వారి సమస్యలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకి పూర్తి మద్దతు అందించాలని అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పని కల్పించాలని లక్ష్యంతో ఈ పథకాన్ని రూపొందించినట్లు కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలిని 200 నుంచి 400 రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చారు . రైతులకు 2 లక్షల ఋణ మాఫీ నీ ఏక కాలంలో మాఫీ చేస్తామని అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని దేవుని పేరు చెప్పి ఓట్లు అడుక్కోవడమే బిజెపి పార్టీ లక్ష్య మని అన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని, ఎన్ని డబల్ బెడ్రూంలు మంజూరు చేశారని ఎంతమందికి దళిత బంధు సంక్షేమ పథకాలు అందించారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు .కాంగ్రెస్ పార్టీ పేదల పక్షమని అన్నారు. ఆనంతరం నేరెళ్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసారపు బాల గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సమక్షంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు మండల బీఆర్ ఎస్ ఉపాధ్యక్షులు కాసారపు రాజ గౌడ్ సింగల్ విండో వైస్ చెర్మన్ శేర్ల రాజేశం చాకినం వెంకన్న మామిడిపెల్లి లచ్చన్న, పోషమల్లు కాసారపు సతీష్ గౌడ్ బొమ్మిడి మహేష్ బుర్ర మహేష్ పలువురు నాయకులు పార్టీ లోకి రాగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నంగనబట్ల.దినేష్,వేముల.రాజేష్, చిలువుముల.లక్ష్మణ్, జక్కూ.రవీం దర్,చిపిరి శెట్టి.రాజేష్,కుంట. సుధాకర్,నేరెళ్ల గోవిందపల్లె ఎంపీటీసీ రెడ్డవేణి సత్యం గోవిందపల్లె అధ్యక్షులు పురాంశెట్టి మల్లేశం యూత్ అధ్యక్షులు దాస గణేష్ మండల అధికార ప్రతినిధి జజాల రమేష్ మండల ప్రధాన కార్యదర్శి మెరుగు పరుశు రాం మండల యూత్ ఉపధ్యక్షులు దావనపెల్లి మధుకర్ బైరి గణేష్ మామిడిశెట్టి లక్ష్మణ్ జూంజూరు అశోక్ వేముల సురేష్ జంగిలి మహేష్, కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిపిఎం కరీంనగర్ పార్లమెంట్ స్థాయి సమావేశం
## . ఎన్నికల మేనిఫెస్టో బుక్ లెట్ విడుదల చేసిన సిపిఎం.



కరీంనగర్, మే 06 (వుదయం ప్రతినిధి)బీ సోమవారం స్థానిక కోతి రాంపూర్ లోని ముకుందలాల్ మిస్టర్ భవన్ లో సిపిఎం ఎన్నికల మేనిఫెస్టో బుక్ లెట్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు సిపిఎం కరీంనగర్ పార్లమెంట్ స్థాయి సమావేశాలు జరుగుతున్నాయని పార్టీ సానుభూతిపరులు సభ్యులు ముఖ్య నాయకత్వం హాజరై విజయవంతం చేయాలని అన్నారు. కేంద్రంలో గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అమ్మి వేసిందని,తనకు కుటుంబమే లేదంటున్న మోడీ అంబానీ, అదాని లాంటి కార్పొరేట్ కంపెనీ తన కుటుంబం అని ప్రజలు కష్టపడి కట్టిన పన్నులను, ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అమ్ముతున్నారని ఎద్దేవా చేశారు.బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగ వేదికల ద్వారానే చెబుతున్నారని భారత దేశ ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ప్రమాదం తొలగించే విధంగా బిజెపి వ్యవహరిస్తుందని అన్నారు. మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తుందని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యవసర సరుకులు ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని, ఆకలి సూచిక పట్టికలో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలపడానికి మోడీ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని అన్నారు. కమ్యూనిస్టులు బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు గెలుపుకు కృషి చేయాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయమని అన్నారు. రేపు నగరంలోని ముకుందలాల్ మిశ్రా భవన్ లో జరిగే సిపిఎం కరీంనగర్ పార్లమెంటు స్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గేట్ల ముకుంద రెడ్డి, వర్ణ వెంకటరెడ్డి గుడి కందుల సత్యం, జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు యు. శ్రీనివాస్, ఎడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జాహంగీర్ గెలుపుతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం
## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు



యాదాద్రి భువనగిరి/ మే 6 వుదయం ప్రతినిధి :-మోత్కూర్ మండలం ముషీపట్ల గ్రామంలో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం గుండు వెంకటనర్సు మాట్లాడుతూ, ఈ నియోజక వర్గం నుండి వివిధ పార్టీల నుండి గెలచిన నాయకులు, తమ స్వార్ధ ప్రయోజనాలు, పదవుల కోసం పార్టీలు మారడం తప్ప, ప్రజా సమస్యలు పట్టించుకున్న పరిస్థితి లేదని, దశబ్ద కాలంగా బునాదిగాని కాల్వ, సాగు నీరు అంధించే అనేక ప్రాజెక్ట్ లు పూర్తి కాలేదని, పాఠశాలల్లో, ప్రభుత్వ హాస్పటల్ లలో, సరియైన స్సిబ్బంది లేక, ప్రజలు ఇబ్బందులకు గురౌ తున్నారని అన్నారు. నియోజక వర్గంలోని బునాది గాని కాల్వ, గందమళ్ళ, బస్వపురం, ప్రాజెక్ట్ లు పూర్తి చేసి, సాగునీరు అందించాలని, బీబీనగర్ ఏమ్స్ లో, పూర్తి స్థాయిలో సిబ్బందినీ నియమించి, ప్రజలకు సేవలు అందించాలని, అనేక ఉ ద్యమాలు నిర్వహించటమే కాక, మూసి ప్రక్షాలన చేపట్టాలని ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు పాదయాత్ర చేసిన, పోరాట చరిత్ర కలిగిన సిపిఎం పార్టీ అభ్యర్థి జాహంగిర్ ని గెలిపిస్తే, సమస్యలు పరిస్కారం కావడంతో పాటు, నియోజక వర్గం అభివృద్ధి జరుగుతుందని, ప్రజలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని, కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పాటి శ్రీనివాస్ రెడ్డి, పిట్టల చంద్రయ్య, పైళ్ల రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి



యాదాద్రి భువనగిరి/ మే 6 వుదయం ప్రతినిధి:- మోత్కూరు సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి తెలిపారు, నేడు మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి, వైస్ ఎంపీపీ బూషిపాక లక్ష్మి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి మండల నాయకులు, మర్రి అనిల్, కొండ సోమ్మల్లు, గిరగాని శీను, మల్లం అనిత, స్వరూపా రాణి, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్, కోఆప్షన్ ఎంపిటిసి సాజిద్ , ఎలుగు సత్తయ్య, పనస రాములు, ఎలుగు గంగమల్లు, ఎలుగు మచ్చగిరి, వంగూరు నరసింహ, పట్టేటి స్వామి, ముక్కెర్ల ప్రవీణ్, బొడ్డు అవిలయ్య, ముక్కెర్ల ప్రశాంత్, అశోక్, బొడ్డు మహేష్, కోలా మధు ,ఎలుగు స్వామి, దేవసరి స్వామి, మచ్చ గిరి, బరిగల మధు, మర్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి...
### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా





జగిత్యాల మే 06 (వుదయం ప్రతినిధి) లోకసభ ఎన్నికల నేపథ్యంలో ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని నైతిక బాధ్యతతో ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు స్థానిక
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరు ఓటు వేసే విధంగా చూడాలని సంబంధిత అధికారులను
కలెక్టర్ ఆదేశించారు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న 1430 మంది ఓటర్లకు గాను ఇప్పటి వరకు సుమారు 660 మంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారని తెలిపారు ఈకార్యక్రమంలో జగిత్యాల రూరల్ తహశీల్దార్ రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి



జయశంకర్ భూపాలపల్లి మే 6(వుదయం ప్రతినిధి)గ్రామంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కాటారం డీఎస్పి రామ్మోహన్ రెడ్డి అన్నారు సోమవారం మహదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపల్లి కోట గ్రామంలో సిఐ రాజేశ్వరరావు నేతృత్వంలో ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు అదే క్రమంలో గ్రామంలో సోదాలు నిర్వహించారు

వాహనాల తనిఖీలు చేపట్టి సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నారు ఈ సందర్భంగా డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు అటవీ ప్రాంతంలో వన్యప్రాణులు వేటాడే విధంగా విద్యుత్ తీగలు అమర్చకూడదని, గుడుంబా గంజాయి లాంటి నిషేధిత పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు తమ హక్కును వినియోగించుకోవాలని తెలిపారు ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల అయితే గ్రామంలోని

విద్యావంతులైన యువత దరఖాస్తులు చేసుకోవాలని పోలీస్ శాఖ తరపున యువతకు అన్ని రకాలుగా సహకరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్ తోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు

# ఎంపీగా సురేష్ శెట్కర్ ను గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాంలి

నిజాంసాగర్, మే 06(వుదయం ప్రతినిధి): జహీరాబాద్ పార్లమెంట్ సభ్యునిగా బరిలో ఉన్న సురేష్ షెట్కర్ ను వెలిపించుకుని వికల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు.ఆయన జరిపే లక్ష్యంగా సోమవారం నిజాంసాగర్ మండలంలోని వెల్గనూర్, జక్కాపూర్, మల్లూరు

తదితర గ్రామాలలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయిన అతి కొద్ది రోజుల్లోనే నియోజకవర్గంలోని గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీలు, పంచాయతీ బిల్డింగ్స్,అంగన్వాడి మరియు స్కూల్ బిల్డింగ్స్,సెంట్రల్ లైటింగ్ మరియు వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించానని మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు.

నియోజకవర్గంలోని 167 గ్రామాలకు మంచి నీటి సమస్య ఉ



ందని తెలుసుకుని వెంటనే బోర్లు వేయించి ప్రజలకు త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు.

ఇప్పుడు ఎలక్షన్స్ కోడ్ ఉండడం వల్ల పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయని కోడ్ పూర్తవ్వగానే మళ్లీ మొదలు పెడుతమన్నారు.

ఇన్నేళ్లు హన్మంత్ షిండే ఎమ్మెల్యేగా బిబి పాటిల్ ఎంపీగా ఉండి నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్స్ లో హన్మంత్ షిండే ను ఓడించి బుద్ధి చెప్పారని అదేవిధంగా ఇప్పుడు బిబి పాటిల్ కు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి సురేష్ షెట్కార్ గారిని ఎంపీగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారితో పాటు తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ గారు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు జీవన్ రెడ్డి గెలిపించండి...

## ఎమ్మెల్సీ ఆలుగుబెల్లి నర్సిరెడ్డి



కోరుట్ల మే 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జువ్వాడి భవన్ లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు తేదీ 13 5 2024 జరిగే లోక్సభ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం దేశంలో నిలబడాలంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని కోరారు జీవన్ రెడ్డి రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి ఐదు పర్యాయాలు శాసనసభ్యులు మంత్రిగా చేశారని ప్రస్తుతం 2019 ఏప్రిల్ నుండి శాసనమండలి సభ్యులుగా పని చేస్తున్నారన్నారు గత ఐదు సంవత్సరాల నుండి నేను జీవన్ రెడ్డి శాసనమండలిలో సభ్యులుగా కొనసాగుతున్నాం 40 సంవత్సరాల కు పైగా రాజకీయ జీవితంలో ప్రజల కొరకు పనిచేస్తున్నారన్నారు దేశంలో ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కొనసాగాలంటే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలన్నారు గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేశామని చెప్పుతున్నారు కానీ పార్లమెంటు ఉభయ సభలనుద్దేశించి మాట్లాడే అవకాశం ఉన్న ఒక వ్యక్తి రాష్ట్రపతి కానీ పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతికి ఆహ్వానం లేకపోవడం చాలా బాధాకరం దేశాన్ని మతోన్మాదం వైపు నడిపించిన వ్యక్తికి భారతరత్న బిరుదు ఇవ్వటమే కాకుండా ఆ బిరుదును తన ఇంటికి రాష్ట్రపతి వెళ్లి ప్రధానం చేయడం ఆ సందర్భంలో ప్రధానమంత్రి ఉచితాసనంలో కూర్చోవటం రాష్ట్రపతి మాత్రం నిలబడి బిరుదులు ప్రధానం చేయడం ఏంటన్నారు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రేట్ వంటి రాజ్యాంగ సంస్థలను తమ రాజకీయ ప్రయోజనం కొరకు వాడుకోవటం ముఖ్యమంత్రులను కూడా ఈడీ దారులతో అరెస్టు చేయించి జైలు పాలు చేయటం ఏంటన్నారు గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని తెలంగాణ గవర్నర్గా పనిచేసిన తమిళ సై తెలంగాణలో బిజెపి అభ్యర్థుల కొరకు ఎన్నికల ప్రచారం చేయటం ఇటువంటి అప్రజాస్వామ్య పద్ధతులు రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న బీజేపీ అభ్యర్థి ఓడించాలని కోరారు నేడు దేశంలో ప్రజాస్వామ్యం ఈ మేరకు కొనసాగటం ఆకలి చావులు లేకుండా ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి భారీ నీతిపారుదల ప్రాజెక్టులు భారీ పరిశ్రమలు ఫార్మారంగం అభివృద్ధి ఐఐటీ ల వంటి ఉన్నత విద్యాసంస్థలు భిన్నత్వంలో ఏకత్వం అనే అవగాహనతో జీవించడం ఇరుగుపొరుగు దేశాలతో మైత్రి ప్రపంచ దేశాలతో గౌరవనీయమైన సంబంధాలు సామాజికంగా వెనుకబడిన దళిత గిరిజన బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి కొన్ని కుటుంబాలైనా ఉన్నతిలోకి రావటం ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రభుత్వ విద్య సంస్థల స్థాపన అంతరిక్ష రంగంలో ఉన్నత స్థాయిలో కొనసాగటం వంటి అంశాల్లో అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే జరిగిందన్నారు అందువల్లనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నానన్నారు భారతదేశ స్వాతంత్ర పోరాటంలో ఏలాంటి పాత్రలేని రాజకీయ పార్టీ నేడు దేశ పాలకులుగా కొనసాగటం శోచనీయమన్నారు దేశంలో 24 శాతానికి పైగా నిరుద్యోగం ఉందన్నారు రైల్వేలో 35 వేల నాన్ టెక్నికల్ ఉద్యోగాల నోటిఫికేషన్ వేస్తే కోటి 25 వేల లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు ఉత్తరప్రదేశ్లో ఆఫీసు సఫార్డినేట్ పోస్టులకు పీహెచ్డీ కలిగిన వారు దరఖాస్తు చేయడం యుద్ధం జరుగుతున్న ఇజ్రాయిల్ లో ఉద్యోగాలకు కూడా ఉత్తరప్రదేశ్ హర్యానా రాజస్థాన్ మధ్యప్రదేశ్ రాష్ట్రాల యువత క్యూలు కట్టడం రష్యా తరఫున యుద్ధం చేయడానికి ఉద్యోగ పద్ధతిలో సిద్ధపడటం చూస్తుంటే నిరుద్యోగం ఏ స్థాయిలో ఉన్నదో అర్థమవుతుందన్నారు సబ్ కా సాత్ సబ్ కా వికాస్ ఎక్కడుందో మోడీ చెప్పాలన్నారు ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అని నినదించడానికి సిగ్గుపడాలన్నారు మోదీకా గ్యారంటీ అచ్చేదిన్ అయేగా ఎవరికి అచ్చేదిన్? ఈ దేశంలోని బడా కార్పొరేటర్లకు ఆచ్చేదిన్ తప్ప శ్రమజీవులకు మోడీ గ్యారెంటీ ఇచ్చింది ఏమీ లేదన్నారు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు మోదీకా గ్యారంటీ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మటం మోదీకా గ్యారెంటీ మతోన్మాదాన్ని రెచ్చగొట్టటం మోదికా గ్యారంటీ ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని ఖూనీ చేయటం మోదీకా గ్యారెంటీలుగా కనిపిస్తున్నాయన్నారు కేంద్ర బడ్జెట్లో విద్యకు కేటాయింపులు క్రమంగా తగ్గించటం ప్రభుత్వ విద్యారంగా సంస్థలను నిర్వీర్యం చేయటం కేంద్ర విశ్వవిద్యాలయాలలో ప్రజాస్వామ్య పద్ధతులు లేకుండా చేయటం తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని ధ్వంసం చేసి ప్రైవేటీకరణను వేగవంతం చేయడం ద్వారా అందరికీ విద్య అందే పద్ధతి లేకుండా చేస్తున్నారన్నారు బడులను కళాశాలలను బాగు చేయకుండా విద్యా సంవత్సరం మొదటి నుండి చదువు చెప్పకుండా పరీక్షలు దగ్గరికి వచ్చిన తర్వాత పరీక్షా పే చర్చ కార్యక్రమం నిర్వహించడం మోడీకే చెల్లుతుందన్నారు ఇప్పుడు కావలసింది మంచి విద్యను ఎలా అందించాలని దానిపై చర్చ జరగాలన్నారు బడులను కళాశాలలను యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలని కోరారు మోడీ ప్రధానిగా ఉన్న ఈ పది సంవత్సరాలలో కేంద్ర బడ్జెట్లో విద్యకు కేటాయింపులు 3.5శాతం నుండి 2.6శాతానికి తగ్గించబడ్డాయన్నారు తద్వారా విద్యలో ప్రైవేటీకరణ పెద్ద ఎత్తున జరిగిందన్నారు చదువు కొనగలిగిన వారికే పరిమితమైందన్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్థాపించిన ప్రభుత్వ విద్యాసంస్థలను క్రమంగా నిర్వీర్యం చేస్తున్నారన్నారు అందుకే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని నిజామాబాద్ ఎంపీగా గెలిపించాలని కోరారు ఎన్నికల బాండ్ల తంతు చూశాం అవినీతిపరులు దేశ ప్రజలను దోచుకునేవారు బిజెపిలో చేరితే చాలు స్వచ్ఛమైపోతున్నారు ఈ పది సంవత్సరాల లో 25 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ల పారు బకాయిలు బ్యాంకులు రద్దు చేసే విధంగా నిర్ణయాలు తీసుకున్నారు కానీ నల్లధనం బయటికి తీసుకురాలేదు ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు వేయలేదు పెద్ద నోట్లు రద్దు వలన ఒక్క రూపాయి ప్రయోజనం జరగలేదన్నారు కొత్త నోట్ల ప్రింటింగ్ కొరకు దాదాపు 1000 కోట్లు ఖర్చు అయితాయి రైతుల ఆదాయం రెట్టింపు కాలేదు 1శాతం సంపన్నుల సంపద 40 శాతానికి పెరిగింది దేశ ఆదాయంలో 2 శాతం వారి వాటా 22.6 శాతానికి పెరిగింది దిగువన ఉన్న 50 శాతం వారి ఆదాయం 7.6 శాతానికి తగ్గిపోయింది 40 శాతం ఉన్న మధ్యతరగతి ప్రజల ఆదాయం కూడా 27.3 శాతానికి తగ్గిపోయింది ఎగువన ఉన్న 10 శాతం ప్రజల ఆదాయం 1980లో 30 శాతం ఉంటే ప్రస్తుతానికి 60 శాతం దాటింది మోడీ ప్రభుత్వం ఎగువన ఉన్న 10 శాతం ప్రజల కొరకు పనిచేసే ప్రభుత్వంగా మారిపోయిందన్నారు అందువలన ఈసారి మోడీని బిజెపిని ఓడించకపోతే ఇక ఎన్నికలే ఉండకపోవచ్చునని మేధావులు హెచ్చరిస్తున్నారు నిజామాబాద్ ప్రస్తుత ఎంపీ తలా తోక లేకుండా మాట్లాడే తీరు చూశాను జీవన్ రెడ్డి గల్ఫ్ కు వలసలు పోయే వారికి రాహింగ్యాలకు ప్రతినిధి అని తానేమో స్వచ్ఛమైన హిందువులకు ప్రతినిధినని నోరుపారేసుకున్నారు మనుధర్మం చెప్పిన ప్రకారం ఉద్యోగులు ఉపాధ్యాయులు రైతులు కార్మికులు మహిళలు ఎవరు కూడా స్వచ్ఛమైన హిందువులు కారు వీరెవరు బిజెపికి ఓటు వేయనవసరం లేదని వీరందరూ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేస్తారన్నారు ప్రజాస్వామ్యవాదులు ప్రగతిశీలురు రాజ్యాంగం రక్షించబడాలనే వారందరూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎండను వేరవకుండా జీవన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారి గెలుపులో భాగస్వాములు కావాలని కోరారు ఈసమావేశంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి కౌన్సిలర్ లోకిని వెంకీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ విజయ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ అభ్యర్థికే ఎమ్మార్పీఎస్ మద్దతు.

## ఎం ఆర్ పీ ఎస్ మండల అధ్యక్షుడు మామిడిపల్లి రాజు.



లక్షెట్టిపేట మే 6 :( వుదయం విలేఖరి):బీ ఆర్ ఎస్ అభ్యర్థికే ఎమ్మార్పీఎస్ మద్దతు తెలుపుతున్నమని

ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు మామిడిపల్లి రాజు అన్నారు. సోమవారం ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు మామిడిపల్లి రాజు మాట్లాడుతూ..... బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నమని మండల కేంద్రం లో మాదిగ ముఖ్య కార్యకర్తల సమావేశంలో గత 20 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గా , మంత్రి గా కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజక వర్గం తో పాటు పెద్దపల్లి పార్లమెంటు జిల్లాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. కాబట్టి కారు గుర్తుకు ఓటేసి పెద్దపల్లి ఎంపి గా గెలిపించుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుష్ణపెల్లి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండుకూరి రాజు , మంచిర్యాల జిల్లా అధ్యక్షులు లింగంపల్లి రాజలింగం, ఖానాపూర్ ఇన్చార్జి కొండుకూరి ప్రశాంత్, నాయకులు వెల్పుల రాజేష్, మామిడిపల్లి అశోక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నేటి కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయండి.

## ముఖ్య అతిథులుగా
## మంత్రి తుమ్మల,ఎమ్మెల్యే కోరం.



బయ్యారం(వుదయం ప్రతినిధి)మే 6.లోక్సభ ఎన్నికల వేళ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేటి సాయంత్రం 5:00 గంటలకు బయ్యారం పోలీస్ స్టేషన్ ముందు గల ఖాళీ స్థలంలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో బాగంగా భారీ బహిరంగ సభ కలదని, ప్రజలు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల మునలయ్య పిలుపునిచ్చారు. నేటి సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య ,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇల్లందు నియోజకవర్గం కోఆర్డినేటర్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి,ఇల్లందు కోఆర్డినేటర్ పగడాల మంజుల మరియు సిపిఐఎం, సిపిఐ, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పాల్గొంటారని, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సొసైటీ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, సొసైటీ డైరెక్టర్లు, బూత్ కమిటీ మెంబర్స్, బూత్ కమిటీ కన్వీనర్స్, మాజీ వార్డ్ మెంబర్స్, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాల్లు, మండలంలోని 29 గ్రామపంచాయతీలలోని గ్రామ శాఖ ఆధ్వర్యంలో గల కార్యకర్తలు, పార్టీ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

# కమీషనరేట్ వ్యాప్తంగా విస్తృతంగా వాహన తనిఖీలు.



కరీంనగర్, మే 06 (వుదయం ప్రతినిధి)బీలోకసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ వెలువడినందున ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం , ఇతర వస్తువులు రవాణా చేసే చర్యలు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ తెలిపారు. పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు కమీషనరేట్ వ్యాప్తంగా కరీంనగర్ వన్ టౌన్ , టూ టౌన్ , త్రీ టౌన్ పరిధిల్లోని బస్ స్టాండ్ ఏరియా, కమాన్ చౌరస్తా , మంచిర్యాల చౌరస్తా, గీతాభవన్ చౌరస్తా తో పాటుగా జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల వారీగా పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహన తనిఖీలతోపాటుగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు సైతం నిర్వహించారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల నియమావళి పాటించాలని , ఉల్లంఘించి పట్టుబడిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని తెలిపారు.

# ఇసుక క్వారీల గుత్తేదారుల అక్రమాలకు అధికారులు అన్నితామై అభయహస్తం ఇస్తున్నారా.?

జయశంకర్ భూపాలపల్లి మే 6(వుదయం ప్రతినిధి)ఇసుక క్వారీల గుత్తేదారుల అక్రమాలకు సంబంధిత శాఖ అధికారులు అన్నీ తామై ప్రోత్సహించే విధంగా అభయహస్తం ఇస్తున్నారా అని టిఆర్ఎస్ పార్టీ యువజన మండల ఉపాధ్యక్షుడు సంద్ర రాజు తోపాటు ఆయా గ్రామాలకు చెందిన పలువురు ప్రజలు ఆరోపించారు సోమవారం వారు వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో మ్యాణువల్ పద్ధతిలో నిర్వహించేలా 6ఇసుక క్వారీలు మంజూరు చేసారు. ఇసుక క్వారీలను మ్యానువల్ పద్ధతిలో నిర్వహించేలా నిబంధనలు ఉన్నాయని క్వారీలు దక్కించుకున్న పంకేన, పెద్దంపేట, అంబట్ పల్లి, క్వారీలను కాంట్రాక్ట్ తీసుకున్న కాంట్రాక్టర్లు భారీ యంత్రాలతో ఇసుకను తొడుతూ పేద ప్రజలకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సొసైటీ ఆధ్వర్యంలో క్వారీల నిర్వహణ కోసం గత ప్రభుత్వ హయాంలో పంకెన గ్రామంలో సంబంధిత శాఖ అధికారులు ఆర్భాటాలతో ప్రజలకు ఉపాధి కల్పిస్తామంటూ ప్రజాభిప్రాయ సేకరణ వేదిక ఏర్పాటు చేసి ఇసుక క్వారీలను మంజూరు చేశారని ప్రభుత్వం మారితే నిబంధనలు చట్టాలు మారుతాయా అని ప్రశ్నించారు.ప్రజాభిప్రాయం మేరకు ప్రజలకు ఉపాధి కల్పించేలా నిబంధనలు ఉన్నా అధికారుల పర్యవేక్షణ లేక కాంట్రాక్టర్లు అక్రమాలకు పాల్పడుతూ కూలీల పొట్ట కొడుతున్నా సంబంధిత శాఖ అధికారులు అన్నితమై కాంట్రాక్టర్లకు అభయ హస్తం ఇస్తూ ఉండడంతోనే గ్రామాలలోని కూలీలకు ఉపాధి కల్పించడం లేదా అని ప్రశ్నించారు ఈ విషయం పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేద్దామన్న సంబంధిత శాఖ అధికారులు అందుబాటులో ఉండరని అధికారులు అసలు విధులు



నిర్వహిస్తున్నారో లేదో అర్థం కాని పరిస్థితి నెలకొందని, ప్రజా ప్రభుత్వం అంటే అక్రమాలకు పాల్పడుతున్న ఇసుక క్వారీ కాంట్రాక్టర్లకు రక్షణగా వ్యవహరించడమా అని అన్నారు. అక్రమాలకు పాల్పడుతూ నిబంధనలకు విరుద్ధంగా కూలీల పొట్ట కొడుతున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడం ఉండదా అని ఆవేదన వ్యక్తం చేశారు ఇదిలా ఉంటే ప్రజల పక్షాన నిలిచే పత్రికల్లో ఓ పత్రిక కాంట్రాక్టర్లకు అధికారులకు వత్తాసు పలుకుతూ కూలీలకు ఉపాధి కల్పించినట్లు ప్రచురించిందని నిజానిజాలు తెలుసుకుని కూలీలకు అండగా నిలబడేలా వార్తలు ప్రచురించాలని కోరారు.అధికారులు చొరవ తీసుకుని నిబంధనలకు అనుగుణంగా క్వారీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

## జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు.

ఖానాపురం మే 6 వుదయం ప్రతినిధి.మండలంలోని అశోక్ నగర్, అయోధ్యనగర్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు రైతులకు తెలుపుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు ధాన్యం విక్రయించుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ కాకతీయ రైతు ఉత్పత్తి సంఘం అధ్యక్షుడు ఏల్ది శ్రీనివాస్, అయోధ్య నగర్ రైతు ఉత్పత్తి సంఘం అధ్యక్షుడు జాడి అచ్చుతం, మాజీ సర్పంచి ముంజల సాయిలు, నాయకులు గట్టి





సారంగపాణి, ప్రవీణ్, ప్రభాకర్ రావు, రెండు సంఘాల సభ్యులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం

మల్కాజ్గిరి, మే 6(ఏ.ఎం.ఎస్): మల్కాజిగిరి పార్లమెంట్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని బాపూజీ నగర్ లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిలతో కలిసి పాదయాత్ర, ఇంటింటి ప్రచారంలో మల్కాజిగిరి పార్లమెంట్, బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డ్ నెంబర్ 1, వార్డ్ నెంబర్ 4, వార్డ్ నెంబర్ 6 లలో బాపూజీ నగర్ లో కార్నాక, లక్ష్మి నగర్ లలో మల్కాజిగిరి పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మరియు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితల గెలుపే లక్ష్యంగా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కర పత్రాలు పంచుతూ,

# బగ్గు మంటున ఎండలు భయపడుతున్న ప్రజలు.




పరకాల మే 6 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలో గత పది రోజులుగా భానుడి తాపానికి మగ్గుమంటున్న ఎండలకి బయటికి రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు . గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండా కాలంలో ఎండలు ఈ సంవత్సరం దంచుకొట్టుతున్నాయని ఏప్రిల్ మొదటి వారం నుండి ఉష్ణోగ్రత 40 నుంచి 45 డిగ్రీలుగా ఉండడంతో ప్రజలు ఎండ వేడికి ఉక్కపోతకు తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారు. నిత్యవసర వస్తువులు అమ్మాలన్న కొనాలన్న ప్రజలు ఉదయం సమయంలోనే ఎండ భయానికి పనులు పూర్తి చేసుకుని . అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రజలు బయటికి వస్తున్నారు. వేసవి తాపానికి ఫ్యాన్లు కూలర్లు ఏసీ లకి పరిమితం అవుతున్నారు. ఉదయం 7 గంటలకు సూర్యోదయంతో (

పారంభమయ్యే ఎండ సాయంత్రం 6 గంటల వరకి కూడా ఎండ వేడి తగ్గకుండాఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ప్రస్తుతం మే నెల ఎలా గడుస్తుందో ఎలా బ్రతకాలో అని భయపడుతున్నారు. ప్రస్తుతం వాతావరణ శాఖ తెలిపిన ప్రకారంగా మే 16 నుండి వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# ఆగస్టు 15 లోగా రైతు రుణమాఫీని అమలు చేస్తాంలి

### . జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



నిజాంసాగర్ మే 06(వుదయం ప్రతినిది): ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీని అమలు చేస్తామని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు తెలిపారు. సోమవారం నిజాంసాగర్ మండలంలోని ఆయా గ్రామాలలో ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ కు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, కాంగ్రెస్
సీనియర్ నాయకుడు సుభాష్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన పై విధంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో దాదాపుగా అన్ని పూర్తి చేశామని, రుణమాఫీ ఆగస్టు 15 లోపు అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాయకులు దళిత బంధు పేరిట పేదల నుంచి లంచాలు తీసుకున్నారని,
దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు జయ ప్రదీప్, మండలాధ్యక్షుడు మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# పాలెం డిగ్రీ కళాశాలలో దోస్త్(అడ్మీషన్) ప్రక్రియ ప్రారంభం

### నాగర్ కర్నూల్ జిల్లాలోనే త్వరలో అటానమస్ సాధించనున్న ఏకైక కళాశాల
### ప్రిన్సిపల్, శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల
### డాక్టర్ ఎస్ విద్యా రాణి




నాగర్ కర్నూల్ మే 06(వుదయం ప్రతినిధి) జిల్లా లోని బిజినపల్లి మండలం పాలెం లో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీలో చేరేందుకు దోస్త్ (అడ్మిషన్) ప్రక్రియ ప్రారంభం అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ విద్యా రాణి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా లో త్వరలోనే అటానమస్ (స్వయంప్రతిపత్తి) కాబోతున్న మొట్టమొదటి కళాశాల అని మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రెండవ కళాశాల అని తెలిపారు. కళాశాలలో నిర్వహిస్తున్న వివిధ కోర్సులలో ప్రవేశం పొందడానికి ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. బిఏ (ఎల్) తెలుగు, బి ఏ(హెచ్ ఇ పి), బీఎస్సీ (ఎంపీసీ, ఎంపీ.సీ.ఎస్, బి.జడ్.సి, బిజడ్ సి.ఎస్) కోర్సులందు డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందుటకు డిగ్రీ ఆన్లైన్ సర్వీస్ తెలంగాణ దోస్త్ (%ఱూ%) వెబ్ సైట్ లో అడ్మిషన్ చేసుకోవాలని తెలిపారు. పేద విద్యార్థుల సౌకర్యార్థం ఉచిత రిజిస్ట్రేషన్ కొరకు కళాశాలలో సంప్రదించాలని తెలిపారు. దోస్త్ మొదటి విడుతలో సీట్లు పొంది డిగ్రీ కళాశాల అందిస్తున్న వసతులను సౌకర్యాలను అన్నింటిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దోస్త్ మొదటి ఫేస్ అప్లికేషన్లు మే 25 వరకు గడువు ఉన్నదని వారు తెలిపారు.

కళాశాల ప్రత్యేకతలు:ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ విద్యా రాణి మాట్లాడుతూ తమ కళాశాల ప్రత్యేకతలను తెలిపారు. ఇటీవల న్యాక్ %దీ%ం గ్రేడింగ్ తో 2.74 పాయింట్లు పొందినటువంటి ఏకైక డిగ్రీ కళాశాల అని తెలిపారు. 60 సంవత్సరాలుగా విద్యారంగంలో నాగర్ కర్నూల్ జిల్లాకే తలమానికంగా నిలుస్తున్న కళాశాల అని, సువిశాలమైన తరగతి గదులు, నెట్, సెట్, పీహెచ్.డీ, విద్యార్హతలతో పాటు బోధనా అనుభవం కలిగిన అధ్యాపక బృందం, పాలమూరు యూనివర్సిటీ అనుబంధంతో ఎంఏ తెలుగు కోర్సును విద్యార్థులకు అందించడం, 30 వేలకు పైగా పుస్తకాలను కలిగిన అత్యాధునిక గ్రంథాలయం, విశాలమైన సైన్స్ ల్యాబ్ లు, కంప్యూటర్ ల్యాబ్ లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం తరపున ఆయా సెమిస్టర్ ఉత్తమ ఫలితాలను కనబరిచిన విద్యార్థులకు డబ్బు రూపేన బహుమతులు (ప్రైజ్ మణి),స్పోకెన్ ఇంగ్లీష్, సంస్కృతం తరగతుల నిర్వహణ, తెలంగాణ రాష్ట్రం అందిస్తున్న స్కాలర్షిప్ తో పాటు హాస్టల్ వసతి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ సాంకేతిక పరికరాలతో పాటు డిజిటల్ విద్యాబోధన, ప్రతి క్లాస్ రూంకు ఒక ప్రొజెక్టర్, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యక్షంగా సాంకేతిక పరికరాలతో పాటు డిజిటల్ విద్య, కంప్యూటర్ విజ్ఞుల చేత విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో పాటు సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి, విద్యార్థులకు శారీరక వ్యాయామ కేంద్రం, సువిశాలమైన ఆటస్థలం వున్న ఏకైక డిగ్రీ కళాశాల పాలెం కళాశాల అని తెలిపారు. పిజి మరియు బీ.ఇడి వంటి పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శిక్షణ తరగతులను నిర్వహించి పేరు గాంచిన కేంద్రియ, రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాలలో అత్యుత్తమ ర్యాంకులను సాధింప చేస్తున్న కళాశాల అని అదేవిధంగా జిల్లా రాష్ట్ర స్థాయిలలో నిర్వహించే యువతరంగం, జిజ్ఞాస మొదలైన కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వాములను చేసి అవార్డులను పురస్కారాలను కైవసం చేయిస్తున్న కళాశాలగా గుర్తింపు ఉన్నదని అన్నారు. కళాశాలలో డబ్ల్యూ ఈ సి, ఆర్ ఆర్ సి. కెరీర్ గైడెన్స్, జాబ్ డ్రైవ్స్ మరియు ప్లేస్ మెంట్ అందిస్తూ విద్యార్థుల లక్ష్యాలను నెరవేర్చేలా చూస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలతో పాటు వంద శాతం ఫలితాలు సాధిస్తున్న ఏకైక కళాశాల అని తెలిపారు. ఇట్టి అంశాలను దృష్టిలో ఉంచుకొని నాగర్ కర్నూల్ జిల్లా మరియు జిల్లా పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అధిక మెజార్టీకై కార్యకర్తలు కృషి చేయాలి - కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### - మర్రి గూడలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



మర్రిగూడ, మే 06, (వుదయం ప్రతినిధి): రానున్న నాలుగేళ్ల కాలంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసి మునుగోడు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మర్రిగూడ మండల కేంద్రంలోని భారతి గార్డెన్లో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆయన, ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రానున్న లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని,క్రియాశీలకంగా పని చేసే ప్రతి కార్యకర్త కష్టానికి గుర్తింపు ఉంటుందని, దాని ప్రకారమే పదవులు లభిస్తాయని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కంటే మునుగోడు నుండే కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. పోలైన ఓట్లలో 90% కాంగ్రెస్కు వేయించే విధంగా కృషి చేయాలని తెలిపారు. గతంలో ఈ ప్రాంత భూ నిర్వాసితుల సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నించిన ఘనత తనదేనని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దక్కాలన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. మునుగోడు అభివృద్ధే తన జీవిత లక్ష్యం అని, వేరే ప్రాంతం నుండి ఎన్నికల్లో పోటీ చేయమని అడిగినా మునుగోడు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఇక్కడి నుంచే పోటీ చేశానని అన్నారు. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదని ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పున్న కైలాష్, మేకల జగన్ రెడ్డి, వెన్నమనేని రవీందర్రావు, పాశం సురేందర్ రెడ్డి, రాందాస్ శ్రీనివాస్, మేతరి యాదయ్య, అనిల్ రెడ్డి, భీమా నాయక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుని తల్లి మృతి.



ఖానాపురం మే 6 వుదయం ప్రతినిధి.మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు వల్లే చిన్న నరసయ్య తల్లి వల్లే లచ్చుమ్మ (65) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి పోతరాజు కర్ణాకర్, నాయకులు మౌలానా, బాలు, వేణుకృష్ణ, కుమారస్వామి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...



కుత్బుల్లాపూర్, మే 6,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ బస్ స్టాప్ దగ్గర ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం కొలన్ హన్మంత్ రెడ్డి కార్యాలయంలో కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు, కొలన్ హన్మంత్ రెడ్డి, కె.ఎస్.ఆర్ అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మండల సభ వాయిదా.

### మండల పరిషత్ అధ్యక్షుడు వేములపల్లి.

ఖానాపురం మే 6 వుదయం ప్రతినిధి.మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేసుకున్నట్టు మండల ప్రజా పరిషత్
అధ్యక్షుడు వేములపల్లి ప్రకాష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో భాగంగా అధికారులకు వివిధ రకాల డ్యూటీలుప్రభుత్వం వేయడంతో అధికారులు పూర్తిస్థాయిలో లేనందున ఎంపిటిసిల కోరం సరిపడా హాజరు కాకపోవడంతో మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీపీ తెలిపారు.

# కరీంనగర్ వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో, వేరు వేరు ఘటనల్లో సరైన ఆధారాలు లేని ఐదు లక్షల ముప్పై రెండువేల నగదు స్వాధీనం. కరీంనగర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి.



కరీంనగర్, మే 06 (వుదయం ప్రతినిధి)బీపార్లమెంట్ ఎన్నికల సందర్బంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని 5,32,000 రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని గల సుభాష్ నగర్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో కరీంనగర్ తీగలగుట్టపల్లికి చెందిన వోద్నాల రవీందర్ (54) నుండి మూడు లక్షల ముప్పై రెండు వేయి లు స్వాధీన పరుచుకోగా,కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని వావిలాలపల్లి ట్రినిటీ గర్ల్స్ జూనియర్ కళాశాల వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ గౌతమి నగర్ కు చెందిన పింగిలి విష్ణువర్ధన్ రెడ్డి (31) నుండి రెండు లక్షల రూపాయలు పట్టుబడగా మొత్తం డబ్బును స్వాధీన పరుచుకుని తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.

# నల్లగొండ వాసి వనం మహేష్ కు డాక్టరేట్ ప్రధానం...



నల్లగొండ, మే 06, (వుదయం ప్రతినిధి) : నల్లగొండ పట్టణానికి చెందిన వనం మహేష్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. సోషల్ వర్క్ డిపార్ట్మెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. సి. ధీరజ పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో "సమాచార మరియు ప్రసార సాంకేతికత వినియోగం, వాటి స్థితిగతులపై విశ్లేషణ" అనే అంశంపై ఉమ్మడి వరంగల్ జిల్లాల్లోని పాఠశాల్లో పరిశోధన చేశారు. ఈ పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం బోర్డు అఫ్ స్టడీస్, సోషల్ వర్క్ విభాగాధిపతి డా. శ్రీధర్, సోషియాలజీ ప్రొఫెసర్ చింత గణేష్, ఇతర ప్యానెల్ సభ్యులు ఆమోదం తెలిపడంతో యూనివర్సిటీ అధికారులు మహేష్ కు డాక్టరేట్ అవార్డును ప్రధానం చేసారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ ఇతర అధికారులు మహేష్ కు అభినందనలు తెలిపారు.

# రాజ్యాంగం,రిజర్వేషన్ల రద్దు కుట్రను బహిర్గతం చేస్తాం. ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల కాంతం



కరీంనగర్, మే 04 (వుదయం ప్రతినిధి)బీఆర్ఎస్ఎస్ మార్గదర్శనంలో భారతీయ జనతా పార్టీ రాజ్యాంగం రద్దుకు పూనుకోనున్నదని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల కాంతం ఆరోపించారు. సోమవారం స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బిజెపి పై తీవ్ర విమర్శలు చేశారు.
ఈ పార్లమెంటు ఎన్నికల్లో 400 స్థానాలను గెలుసుకోవడం ద్వారా సులువుగా రాజ్యాంగాన్ని రద్దు పరచవచ్చన్న అంగీకారానికి ఆర్ఎస్ఎస్, బీజేపీలు వచ్చాయన్నారు. ఆ వెనువెంటనే ఎస్సీ ఎస్టి,బీసీ, మైనారిటీలకు ఉద్దేశించిన రిజర్వేషన్ల తొలగింపు కూడా వారి కుట్రలో భాగమేనన్నారు. నరేంద్ర మోడీ పదేళ్ల పాలనలో బడుగు బలహీన వర్గాల బతుకులు ఏమాత్రం బాగుపడలేదన్నారు. డీజిల్ సిలిండర్ ,నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోయాయన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. దేశ సంపదను అదాని, అంబానీలకు ధారాదత్తం చేశారని ఆయన విమర్శించారు. నిరుద్యోగ యువతకు 15 లక్షలు ఇస్తామని ఇవ్వలేదని నల్లధనం తిరిగి తెప్పించలేదని, రైతులపై నల్ల చట్టాలు తీసుకొచ్చి 750 మంది రైతుల చావులకు కారకులయ్యారని ఆయన ఆరోపించారు. మణిపూర్, నాగాలాండ్, హర్యానా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలలో దాడులు, హత్యలు, అత్యాచారాలు ఇంకనూ సాగుతున్నా మోడీగాని, ఆయా బిజెపి ప్రభుత్వాలు గానీ దోషులను శిక్షించలేకపోతున్నాయని ఆయన ఆరోపించారు. "8న కరీంనగర్ లో రాజ్యాంగ రక్షణ సభ" రాజ్యాంగం, రిజర్వేషన్ల రద్దు యువజనను వ్యతిరేకిస్తూ ఈనెల 8న కరీంనగర్లో రాజ్యాంగ రక్షణ సభ నిర్వహించనున్నట్లు గజ్జలకాంతం తెలిపారు. రాజ్యాంగం రిజర్వేషన్ల రద్దు కు బిజెపి,
ఆర్ఎస్ఎస్ లు సంయుక్తంగా చేసిన తీర్మాన ప్రతి ప్రతులు తమ వద్ద ఉన్నాయని, 8న జరిగే రాజ్యాంగ పరిరక్షణ సభలో బహిర్గతం చేస్తామన్నారు. రాజ్యాంగం, రిజర్వేషన్ల రద్దుకు బీఆర్ఎస్
కూడా మద్దతిస్తోందని అందువల్లనే ఆ పార్టీ అధినేత కెసిఆర్ నోరు మెదపటం లేదని ఆయన ఆరోపించారు వీరందరి బండారాన్ని
అదే రోజు బయట పెడతామని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు గజ్జల ఆనందరావు నముద్రాల అజయ్, కొండ్ర స్వరూప, సుద్దాల లక్ష్మణ్ , గోశిక శంకర్, కల్లేపల్లి శంకర్ ఆవర్ల లత,భారతి తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ అఫ్ కరీంనగర్ అధికారిక మీటింగు.



కరీంనగర్, మే 06 (వుదయం ప్రతినిధి) సోమవారం జరిగిన రోటరీ క్లబ్ అఫ్ కరీంనగర్ అధికారిక మీటింగుకి ముఖ్య అతిధిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ కొత్త శంకర్ రెడ్డి విచ్చేసినారు . ఈ సంవత్సరంలో జరిగిన సేవా కార్యక్రమంలో భాగంగా లక్ష యాభైవేల రూపాయల విలువగల సిమెంట్ బే%శీ%చీలు మరియు ఇందుర్తి గవర్నమెంట్ స్కూల్ లోని నిరుపేద పిల్లలకు ఐదు సైకిళ్లు పంపిణి చేయడం జరిగినది.
అదే విధంగా కరీంనగర్ గవర్నమెంట్ సివిల్ హాస్పిటల్ ఎక్విప్మెంట్స్ ప్రతిపాదనకు దాదాపు 35 లక్షలు విలువగల డిస్ట్రిక్ట్ గవర్నర్ కొత్త శంకర్ రెడ్డితో చర్చించాము దీనికి డిస్ట్రిక్ట్ గవర్నర్ మంజూరు చేయడానికి సానుకులంగా స్పందించారు. మరిన్ని సేవలకు నిరంతరం సిద్ధంగా ఉన్నామని రోటరీ క్లబ్ అఫ్ కరీంనగర్ ప్రెసిడెంట్ జి. వెంకట కిషన్ , సెక్రెటరీ పాక పవన్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ సభ్యులు డి కె ఆనంద్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ,చీటీ రామారావు మాజీ కార్పొరేటర్, ఎర్రం రాజిరెడ్డి అడ్వకేట్ ,రామ్మోహన్ రావు , తిరుపతి, ఆంజనేయులు, ప్రభాకర్ (ఇంజనీర్), రవీంద్రాచారి (ఇంజనీర్), శ్యామసుందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల నియోజకవర్గ కేంద్రం గుండా కొనసాగిన కేసీఆర్ బస్సు యాత్ర...



కోరుట్ల మే 06 (వుదయం ప్రతినిధి) ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థుల గెలుపుకై పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బస్సు యాత్రను చేపట్టారు ఈ బస్సు యాత్ర జగిత్యాల జిల్లా కేంద్రం నుండి నిజామాబాద్ పార్లమెంటు కేంద్ర వరకు కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం కోరుట్ల నియోజకవర్గం కోరుట్ల మెట్పల్లి పట్టణాలతోపాటు కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట వెంకటాపూర్ గుమలాపూర్ గ్రామాల వీధిగా కొనసాగగా ఆయా గ్రామాలకు చెందిన నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల పరిషత్ అధ్యక్షులు తోట నారాయణ జడ్పిటిసి సభ్యురాలు దారిశెట్టి లావణ్య రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుకార్యకర్తలు ప్రజల్లో నిరాశ.... ఈనెల 13వ తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన బస్సు యాత్ర కోరుట్ల నియోజకవర్గ పరిధిలోనే మోహన్ రావు పేట వెంకటాపూర్ గుమ్లాపూర్ కోరుట్ల మెట్పల్లి మీదుగా సాగింది ఈ సందర్భంగా కెసిఆర్ ప్రసంగాన్ని వినడానికి కార్యకర్తలు ప్రజలు ప్రధాన కూడల వద్దకు చేరుకున్నారు కాగా ఆయా ప్రాంతాలకు వచ్చిన కేసీఆర్ కేవలం ప్రజలకు అభివాదం తెలిపి వెళ్లిపోవడంతో కెసిఆర్ ప్రసంగాన్ని వినడానికి వచ్చిన కార్యకర్తలు ప్రజల్లో నిరాశ ఎదురైంది